SURYAAMBA SPINNING MILLS LIMITED

A-101, Kanha Apartment, 128, Chhaoni, Katol Road, Nagpur-440 013 (MS)
Ph.# 0712-2591072, 2591406 Fax # 0712-2591410 CIN: L18100TG2007PLC053831
Mail: mail@suryaamba.com, Website: www.suryaamba.com

November 06, 2018

Corporate Relationship Department
The Bombay Stock Exchange Limited (BSE Ltd)
Floor 25, Phiroze Jeejeebhoy Towers,
Dalal Street, Mumbai-400001

Scrip Code: 533101

Sub: Filing of clipping of Notice of the Board Meeting published in newspapers for the Quarter & half year ended September 30, 2018.

Dear Sir,

In Compliance with Regulation 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed herewith copies of notice giving intimation of Board Meeting to be held on Monday, 12th November, 2018 published in Nava Telangana (Telugu Daily Newspaper) and Business Standard (English Daily Newspaper).

This is for your information and records.

Thanking You.

Sincerely,
For **SURYAAMBA SPINNING MILLS LIMITED**

Deepa

DEEPA DUDANI
Company Secretary & Compliance Officer
Membership No. ACS 54559

Suryaamba Spinning Mills Ltd. Kanha Apt. 13 Nagpur 128, Chhaoni, Katol Road.

ISO 9001 REGISTERED DNV MGMT SYS RvA C024

రాజ్యాధికారం రావాలంటే
సొంత పార్టీ స్థాపనే మార్గం

(మొదటిపేజీ తరువాయి)

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం బీసీ గర్జన సదస్సు జరిగింది. సదస్సులో టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ, ప్రజాయుద్ధనౌక గద్దర్, బీఎల్ఎఫ్ చైర్మన్ తమ్మినేని వీరభద్రం, తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్, తెలంగాణ ప్రజల పార్టీ అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్, బీజేపీ కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, సిపిఐ తెలంగాణ కార్యదర్శి మల్లేశం ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ 71 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఓసీ కులాలకు చెందిన వారే రాజ్యాధికారాన్ని అనుభవించారని.. 52 శాతం ఉన్న బీసీలు, 12 శాతం ఉన్న ఎస్సీలు, 9 శాతం ఉన్న ఎస్టీలకు రాజ్యాధికారం దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాబాసాహేబ్ అంబేద్కర్ ఓటు హక్కును ఇచ్చినా, రాజ్యాధికారం మనకు దక్కలేదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జరిపిన ఒక సర్వేలో 54 లక్షల మంది ఉద్యోగులు ఉంటే నాలుగు లక్షల మంది మాత్రమే బీసీలు, అణగారిన వర్గాలు ఉన్నారని, 1 శాతం జడ్జీలు ఉన్నారని, పారిశ్రామికవేత్తలలో 0.1 శాతం మాత్రమే బీసీలు ఉన్నారని ఆయన అన్నారు. సంపూర్ణ రాజ్యాధికారం దక్కాలంటే బూర్జువా పార్టీలను వెలివేయాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు.

బీసీ అభ్యున్నతికి తమ పార్టీ కట్టుబడి ఉందని టీటీడీపీ అధ్యక్షులు ఎల్. రమణ పేర్కొన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ 1982లో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి బీసీలను చట్ట సభలోకి వెళ్ళే విధంగా చేసిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

బీఎల్ఎఫ్ చైర్మెన్ తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో బీసీలు, వెనుకబడిన వర్గాలు అమరులయ్యారని.. నేడు రాజ్యాధికారం మాత్రం అగ్రకులాల వారు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యోతిరావుపూలే, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీఎల్ఎఫ్‌ను స్థాపించడం జరిగిందని, బీసీ కులాల వారు బీఎల్ఎఫ్‌కు మద్దతు పలుకాలని ఆయన పేర్కొన్నారు.

ప్రజాయుద్ధ నౌక గద్దర్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారానికి తనవంతు పాత్ర నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఎక్కడ నిలబడినా తన మద్దతు సంపూర్ణంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలన గడీలను తలపించే విధంగా ఉందని, తెలంగాణ వచ్చినా మన బానిస బతుకులు అలాగే ఉన్నాయని, ఈ బానిస బతుకులు పోవాలంటే బూర్జువా పార్టీలకు ఓటు వేయకుండా బీసీలకు మద్దతు ఇచ్చే పార్టీలకు ఓటు వేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జకృష్ణ, బీసీ సంఘం నాయకులు రేగ అరుణ్, జెడ్పీటీసీ మన్నెమ్మ రాఘవేందర్, బీసీ కళాసమితి చైర్మన్ రామలింగం, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

15-20 సిగరెట్లు కాల్చినట్లే!

న్యూఢిల్లీ, నవంబరు 4: దేశ రాజధానిలో వాయు కాలుష్యం దారుణమైన స్థితికి చేరుకుంది. అక్కడ ఎలాంటి రక్షణ పరికరాలు లేకుండా నేరుగా బయటి గాలి పీలిస్తే.. రోజుకు 15-20 సిగరెట్లు కాల్చినంత నష్టం కలుగుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. వాయుకాలుష్యం ప్రభావాన్ని చూపించేందుకు నగరంలోని కొన్ని ఆసుపత్రులలో ఊపిరితిత్తుల బొమ్మలను ఏర్పాటు చేశారు. ఢిల్లీలో వాయుకాలుష్యం మానిటర్లలో ఇప్పటికీ 'వెరీ పూర్' అన్న పదాలే కనిపిస్తు్తన్నాయి. గడిచిన 30 ఏళ్లుగా తాను ఆపరేషన్లు చేస్తు న్నానని, అప్పటికి.. ఇప్పటికి మనుషుల ఊపిరితిత్తుల రంగు కూడా మారిపోయిందని సర్ గంగారామ్ ఆసుపత్రిలోని సెంటర్ ఫర్ చెస్ట్ సర్జరీ చైర్మన్ డాక్టర్ అరవింద్ కుమార్ తెలిపారు. ఇంతకుముందు బాగా పొగతాగేవారి ఊపిరితిత్తులు నల్లబారిపోయి ఉండగా, సాధారణ వ్యక్తులవి గులాబిరంగులో ఉండేవని, కానీ ఇప్పుడు కేవలం నల్ల ఊపిరితిత్తులు మాత్రమే కనిపిస్తున్నాయని ఆయన చెప్పారు. చివరకు టీనేజర్లకు కూడా ఊపిరి తిత్తుల మీద నల్లటి మచ్చలు ఏర్పడు తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా భయానకంగా ఉందని, తాము ఏర్పాటు చేసిన ఊపిరి తిత్తుల బొమ్మలు చూసిన తర్వాతైనా ప్రజలు తమ ఊపిరి తిత్తులకు ఏం జరుగుతోందో తెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సర్ గంగారామ్ ఆసుపత్రి విడుదల చేసిన ప్రకటన ప్రకారం సాధారణంగా ఊపిరితిత్తులు తెల్లటి హెపా ఫిల్టర్లతో ఉంటాయని, ఢిల్లీలో వాయు కాలుష్యం వాటిని నల్లగా మార్చేస్తోందని తెలుస్తోంది.

FRONTIER INFORMATICS LIMITED
Regd Office: Plot No.31P&32, 3rd Floor, Tower A, Ramky Selenium, Financial District, Nanakramguda, Hyderabad, Telangana- 500032, India
NOTICE
Pursuant to Regulation 29 read with Regulation 47 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, Notice is hereby given that a Meeting of the Board of Directors of the Company will be held at 11.00 A.M on **Saturday, November 10, 2018** at the registered office at Hyderabad, interalia, to consider and take on record the unaudited financial results of the Company for the quarter ended September 30, 2018. This information is also available on the website of the Company at www.fitlindia.com and on the website of the Stock Exchange, at www.bse.com.
On behalf of the Board
For M/s. Frontier Informatics Limited
Vuppuluri Sreedevi
Wholetime Director
DIN: 02448540
Place : Hyderabad
Date : 02.11.2018

మళ్లీ ఉద్రిక్తం!

(మొదటిపేజీ తరువాయి)

బలరామ వర్మ జయంతి సందర్భంగా ఈ పూజలు చేస్తారు. మంగళవారం రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసేస్తారు. మళ్లీ ఈనెల 17 నుంచి మూడు నెలల పాటు ఆలయాన్ని వార్షిక సీజన్ కోసం తెరిచి ఉంచుతారు. ఇప్పుడు రెండు రోజుల పాటు ఆలయాన్ని తెరుస్తుండటంతో మరోసారి భక్తులు.. ఉద్యమకారుల మధ్య ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఏకంగా 1500 మంది పోలీసులను శబరిమల, చుట్టుపక్కల ప్రాంతాలలో మోహరించారు. ఎలవుంకల్, నీలక్కల్, పంబ, సన్నిధానం ప్రాంతాలలో మంగళవారం అర్ధరాత్రి వరకు నిషేధాజ్ఞలు విధించారు. నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూడేందుకు వీల్లేదని తెలిపారు. భద్రతా ఏర్పాట్లను అదనపు డీజీపీ అనిల్ కాంత్ పర్యవేక్షిస్తున్నారు. ఆలయం తలుపులు తెరుచుకునేవరకు మీడియా వాళ్లు కూడా ప్రధానాల యానికి దూరంగా ఉండాలని అదనపు ఎస్పీ టి. నారాయణన్ కోరారు. ట్రాఫిక్ ఏర్పాట్లు కూడా కట్టుదిట్టంగా చేశారు. నీలక్కల్ వెళ్లే మార్గంలో పలుచోట్ల బారికేడ్లు ఏర్పాటుచేశారు. ఎక్కువ సంఖ్యలో ఒకేసారి భక్తులు లేదా ఉద్యమకారులు రాకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నారు. సన్నిధానం, నీలక్కల్, పంబ వద్ద పోలీసులతో పాటు 20 మంది సభ్యులున్న కమాండో దళాన్ని కూడా ఈసారి మోహరిస్తున్నారు.

తొలిసారే ఘర్షణలు

అన్ని వయసుల మహిళలూ శబరిమలలోని అయ్యప్ప ఆలయాన్ని దర్శించుకోవచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన త ర్వాత తొలిసారిగా ఇంతకుముందు అక్టోబరు 17వ తేదీన ఆలయాన్ని తెరిచినపుడు భక్తులకు, మహిళా ఉద్యమకారులకు మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ తలెత్తింది. 10-50 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు ఆలయ ప్రవేశం లేదని సుదీర్ఘ కాలంగా ఇక్కడి ఆలయ సంప్రదాయాలు చెబుతున్నాయి. అయితే సుప్రీంకోర్టు తీర్పు అందతో ఆలయంలోకి వెళ్లేందుకు కొంతమంది మహిళలు ప్రయత్నించడం, వారిని భక్తులతో పాటు ప్రధాన పూజారి కందరారు రాజీవరు కూడా అడ్డుకోవడం తీవ్ర చర్చోపచర్చలకు దారితీసింది. ఇద్దరు మహిళలు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు మధ్య ప్రధాన ఆలయం వరకు చేరుకోగలిగినా, అక్కడ వారు మెట్లు ఎక్కితే ఆలయాన్ని మూసేసి తాను ఇంటికి వెళ్లిపోతానని ప్రధాన పూజారి హెచ్చరించడంతో వారు వెనుదిరగక తప్పలేదు. ఇంకా చాలామందిని పంబ, నీలక్కల్ ప్రాంతాల వద్దే అడ్డుకున్నారు. అయితే ఈసారి మాత్రం తాము కూడా ఆలయానికి వెళ్తామని కొంతమంది మహిళలు తమను కోరినట్లు అదనపు ఎస్పీ టి.నారాయణన్ తెలిపారు. ఎవరైనా ఇలా ముందుకొస్తే, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తారని ఆయన చెప్పారు. గత నెలలో జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి ఇప్పటికి 536 కేసులు నమోదు చేసి 3,719 మందిని అరెస్టు చేశారు. సుమారు వంద మంది ఇంకా జైల్లోనే ఉన్నారు.

మహిళా జర్నలిస్టులను పంపద్దు: భక్తులు

రెండు రోజుల ప్రత్యేక పూజల కోసం శబరిమల అయ్యప్ప ఆలయాన్ని తెరుస్తున్న నేపథ్యంలో మహిళా జర్నలిస్టులను కవరేజికి పంపొద్దని వివిధ మీడియా సంస్థలను భక్తులు కోరారు. వివిధ సంఘాలతో కూడిన శబరిమల కర్మ సమితి ఈ మేరకు విజ్ఞప్తి చేసింది. ఇందుకోసం వివిధ మీడియా సంస్థల ఎడిటర్లకు లేఖ రాసి, దాన్ని విడుదల చేసింది. ఉద్యోగంలో భాగంగానైనా 10-50 ఏళ్ల మధ్య వయసుగల మహిళలు శబరిమలకు వస్తే పరిస్థితి ఉద్రిక్తం అవుతుందని సమితి తెలిపింది. భక్తులు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించినా, వ్యతిరేకించినా అది వారి వారి ఇష్టమని.. అయితే మీడియా సంస్థలు తీసుకునే నిర్ణయం వల్ల అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా చూసుకోవాలని సమితి ప్రతినిధులు అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అన్ని వయసుల మహిళలూ ఆలయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప భక్తులు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని సమితి తెలిపింది. తీర్పును సమీక్షించాలంటూ దాఖలైన రివ్యూ పిటిషన్లపై ఈనెల 13 నుంచి సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కావాలనే ప్రజా ఉద్యమాన్ని పట్టించుకోవడం లేదని సమితి ఆరోపించింది. ఇలాంటి పరిస్థితుల్లో భక్తులకు శాంతియుత ఆందోళన చేయడం తప్ప మరో అవకాశం ఏమీ లేదని తెలిపింది.

చంపుతామంటున్నారు: శ్రీధరన్ పిళ్లై

మరోవైపు తాము నవంబరు 8 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన శబరిమల రక్షణ రథయాత్ర సందర్భంగా తనను చంపుతామంటూ కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించినట్లు బీజేపీ కేరళ అధ్యక్షుడు పీఎస్ శ్రీధరన్ పిళ్లై ఆరోపించారు. రాష్ట్ర డీజీపీ లోక్‌నాథ్ బెహరాకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు.

ప్రచారానికి పదును పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

తిప్పికొట్టేందుకు కేసీఆర్ సిద్ధపడ్డారని అంటున్నారు. రాజకీయ విమర్శలకు పదును పెట్టాలని పార్టీ శ్రేణులకు కేసీఆర్ సూచించారు. తెలంగాణ ఆత్మగౌరవం అనే నినాదం అత్యంత ప్రధానం అని అభ్యర్థులకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని అమరావతికి తాకట్టుపెడుతుందనే పదునైన విమర్శలు సంధించాలని సూచించారు. కాంగ్రెస్, టీడీపీ లక్ష్యంగానే ప్రచార సరళి కొనసాగవలసి ఉందని కేసీఆర్ భావించినట్టుగా తెలిసింది. పార్టీ అధినేత ఆదేశాలు అందడంతో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు తీవ్రమైన విమర్శలకు తెరలేపారు. ఎన్నికల ప్రచారంలో ఉన్న టీఆర్ఎస్ నాయకులు కూడా రాజకీయ విమర్శల్లో జోరు పెంచారు. కాంగ్రెస్ నాయకుల వైఫల్యాలను ఎండగట్టడంతో పాటుగా రాజకీయ విమర్శలకు పదును పెట్టడం ద్వారా విపక్షాలను ఇరుకున పెట్టే వ్యూహంతో ముందుకు సాగవలసి ఉంటుందని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమిలో కూర్పు కుదరడం లేదు, టికెట్ల కోసం గాంధీ భవన్ ఎదుట నిరసనలు కొనసాగుతున్నాయి. మరో నాలుగైదు రోజుల్లో ఇలాంటి దృశ్యాలను టీడీపీ, టీజేఎస్ కార్యాలయాల ముందు చూడబోతున్నాము, తెరాసకు అలాంటి పరిస్థితి లేదు, అసంతృప్తులు సద్దుమణుగుతున్నరు, కాంగ్రెస్ నుంచి మరికొంత మంది టీఆర్ఎస్‌లో చేరబోతున్నారు. వారంతా టికెట్‌ను ఆశించి రావడం లేదు, తెరాస ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు. గెలుపు అవకాశాలు టీఆర్ఎస్‌కు అధికంగా ఉన్నాయి. ఈ విషయంలో ఎలాంటి అనుమానానికి తావు లేదు, కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులకు పాల్పడినా ఓటమి తప్పదు, అంతా కలిసి పని చేయండి, ప్రచారానికి పదును పెట్టండి, విమర్శలను తిప్పికొట్టండి అని కేసీఆర్ తనను కలిసిన పార్టీ ముఖ్యులతో అన్నట్లు తెలిసింది. త్వరలోనే ఆకర్శవంతమైన, ప్రజలకు పార్టీ మరింత చేరువ కాగల మేనిఫెస్టోను విడుదల చేయబోతున్నామని కూడా కేసీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ శ్రేణులు చేసే వ్యక్తిగత విమర్శల వెనుక వారి ఓటమి భయం దాగి ఉందనే వాస్తవం గుర్తించి వ్యవహరించవలసి ఉంటుందని సూచించారు. కేసీఆర్ సందేశంతో కేటీఆర్ ప్రచార సరళికి పదును పెట్టారు, ముసలినక్క, గుంటనక్క అనే విమర్శలను విపక్షాలపై గుప్పించారు. గుట్టువిప్పమంటారా అని చంద్రబాబుకు హరీష్‌రావు సవాల్ విసిరారు. మరిన్ని అస్త్రాలను సంధించబోతున్నామని టీడీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. కాంగ్రెస్, టీడీపీలను రాజకీయంగా ఇరుకున పెట్టడానికి అనేక అస్త్రాలను ఇప్పటికే పార్టీ సిద్ధం చేసుకుందని పేర్కొన్నారు. టీడీపీతో కాంగ్రెస్ చేతులు కలిపిన తీరును ప్రజా క్షేత్రంలో ఎండగడుతున్నారు. పోటీలో గెలవలేక పొత్తులతో వస్తున్న నక్కజిత్తుల చంద్రబాబును నమ్మకండంటూ హరీష్‌రావు ఓటర్లకు పిలుపునివ్వడం వెనుక కేసీఆర్ వ్యూహం దాగి ఉందంటున్నారు. ఆదివారం పలువురు అభ్యర్థులతో కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడారు. నియోజక వర్గాల్లో జరుగుతున్న ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు. ఒక మంత్రితో మాట్లాడి ప్రచార వేగం పెంచాలని సూచించారు. పేద వర్గాలను ముఖ్యంగా ప్రభుత్వ ప్రయోజనాలు పొందిన కుటుంబాలను ఎందుకు కలవడం లేదని ప్రశ్నించారని తెలిసింది. ప్రజాశ్రేణిలో ఎదిరించేవారికంటే కూడా ఆదరించేవారే అధికంగా ఉన్నారనే వాస్తవాన్ని గుర్తించాలని సూచించారు. నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, మెదక్ జిల్లాల నుండి పలువురు ఇప్పటికే టీఆర్ఎస్ కండువాలు కప్పుకొనేందుకు సిద్ధప డ్డారని, కేసీఆర్ ఎన్నికల ప్రచార సభల్లో వారంతా టీఆర్ఎస్‌లో చేరబోతున్నారని తెలియచేశారు. అత్యధికులైన కాంగ్రెస్, టీడీపీ నేతలను కారెక్కించడం ద్వారా ఈ రెండు పక్షా లను బలహీన పర్చాలనే వ్యూహ రచన జరుగుతుందన్నారు.

కాంగ్రెస్‌లో ముందే మొదలైంది

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ఆశావహులు కొందరు ఆందోళనలు మొదలు పెట్టారు. దీక్షలు, ధర్నాలు చేస్తున్నారు. శేరిలింగంపల్లి, పెద్దపల్లి స్థానాల్లో టీడీపీకి టికెట్ కేటాయించొద్దని, ఆ నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలు డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. నిరసనలు, నినాదాలతో గాంధీభవన్ ప్రాంగణం ఉదయం నుంచి సాయంత్రం వరకు హోరెత్తింది. సాయంత్రం ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కీ గౌడ్ చొరవ తీసుకుని శేరిలింగంపల్లి, పెద్దపల్లి నియోజకవర్గాల నేతలతో మాట్లాడి ఆందోళనలు, దీక్షను విరమింపజేశారు. శేరిలింగం పల్లి సీటును టీడీపీకి కేటాయించారంటూ పార్టీ నియోజకవర్గ నేత, మాజీ ఎమ్మెల్యే బిక్షపతియాదవ్‌తో తన అనుచరగణంతో భారీ సంఖ్యలో ఆదివారం పెద్ద సంఖ్యలో గాంధీభవన్ కు వచ్చి దీక్ష చేపట్టారు. బిక్షపతియాదవ్ కే టికెట్ ఇవ్వాలని కోరుతూ కార్యకర్తలు ప్లకార్డులు, ఫ్లెక్సీలు పట్టుకుని నినదించారు. టీడీపీకి కేటాయిస్తే సహించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఉదయం 10 గంటలకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు గాంధీభవన్‌కు వచ్చారు. ప్రధాన మెట్ల ద్వారం వద్ద ఫ్లెక్సీ కట్టిన తర్వాత బిక్షపతియాదవ్ తో పాటు ఆయన కొడుకు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రవి యాదవ్ తదితరులు మౌన దీక్షలో కూర్చున్నారు . దీక్ష కొనసాగుతున్న సమయంలో 12.30కు గాంధీ విగ్రహం వద్ద కె రంగస్వామి ముదిరాజ్ అనే 29 ఏండ్ల యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్నం చేయడం కలకలం సృష్టించింది. ఆయనతో పాటు విష్ణు అనే మరో యువకుడు సైతం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించగా పోలీసులు , కార్యకర్తలు అడ్డుకున్నారు. అదే సమయంలో బాలరాజు అనే యువకుడు కత్తితో తన చేయి కోసుకోవడానికి ప్రయత్నించారు. ఆయన్ను కూడా అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. ఎప్పుడే పరిస్థితి ఎదురవుతుందోనన్న ఆందోళనతో పోలీసులు, గాంధీ భవన్ సెక్యూరిటీ, పార్టీ నేతలు అప్రమత్తంగా ఉన్నారు. సాయంత్రం 4.30 గంటల సమయంలో ఏఐసీసీ మధుయాష్కీ గౌడ్ వచ్చి బిక్షపతి యాదవ్‌తో మాట్లాడారు. ఆ తర్వాత కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. బిక్షపతియాదవ్‌తో పాటు ఆయన కొడుకు రవి యాదవ్ పార్టీకి అత్యంత విధేయులని, నియోజకవర్గంలో ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ సభను విజయవంతంగా నిర్వహించారని చెప్పారు. ప్రజాకూటమికి సీట్ల సంఖ్య ఖరారైనప్పటికీ, ఎక్కడెక్కడ ఎవరెవరు పోటీ చేయాలనేది ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. శేరిలింగంపల్లి సీటును టీడీపీకి కేటాయించినట్లు పత్రికల్లో వస్తున్న వార్తలు అవాస్తవమని, ఒక పథకం ప్రకారం టీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో గందరగోళం సృష్టించేందుకే ఇలాంటి రాతలు రాయిస్తోందని ఆరోపించారు. శేరిలింగం పల్లిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, ఈ సీటును టీడీపీకి కేటాయించకుండా గట్టి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం రవియాదవ్ తో పాటు తాను కూడా ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీతో పాటు ఇతర నేతలను కలిసి విజ్ఞప్తిచేసానని చెప్పారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తాను వెనుకబడిన వర్గాలకు చెందిన వాడినని ఈ వర్గాల అభ్యున్నతికై కృషి చేస్తానని చెప్పారు. వెనుకబడిన వరానికి చెందిన బిక్షపతియాదవ్ కు అన్యాయం జరగకుండా చూస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్న టీఆర్ఎస్ కుట్రలను భగ్నం చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా సయ్యద్ అనే యువకుడు గాంధీభవన్ పైకెక్కడంతో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. సయ్యద్ దుంకకు... దుంకకు... అంటూ నేతలు అభ్యర్థించారు. వెంటనే దిగి రావాలని కోరారు. బిక్షపతి యాదవ్, మధుయాష్కీ కూడా వారించారు. అయినప్పటికీ వినకపోవడంతో కొం దరు నాయకులు పైకెక్కి ఆయన్ను కిందికి తీసు కువచ్చారు.

మధుయాష్కీ హామీ మేరకు దీక్ష విరమిస్తున్నాం: బిక్షపతి యాదవ్

మధుయాష్కీ గౌడ్ హామీ మేరకు తమ దీక్షను విరమిస్తున్నట్లు బిక్షపతి యాదవ్ ప్రకటించారు. మధుయాష్కీ గౌడ్‌కి రాహుల్ గాంధీ వద్ద మంచి పలుకుబడి ఉందని, ఆయనపై తనకు కూడా గౌరవం ఉందని, శేరిలింగం పల్లి సీటు టీడీపీకి పోకుండా చూస్తానని హామీ ఇచ్చారని, బాధ్యత గల నాయకుడిపై విశ్వాసం ఉంచుతున్నామని, టికెట్ ఎక్కడికీ పోదని తనకు కూడా నమ్మకం ఉందన్నారు. కర్నాటక ఇంచార్జీ కార్యదర్శిగా ఉన్న యాష్కీ హామీతో దీక్ష విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత అందరూ వెళ్లిపోయారు.

పెద్దపల్లి టికెట్ బీసీలకే కేటాయించాలి

బిక్షపతి యాదవ్ దీక్ష కొనసాగుతుండగానే పెద్దపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు చేతి ధర్మయ్య, ఈర్ల కొమురయ్య, గీట్ల సునీతారెడ్డి, గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి వర్గాలకు చెందిన కార్యకర్తలు గాంధీభవన్ కు పెద్ద సంఖ్యలో వచ్చి ఆందోళన చేశారు. పెద్దపల్లి టికెట్‌ను బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగా పార్టీలో చేరిన విజయరమణారావుకు టికెట్ ఇవ్వొద్దని కోరారు. పాతవారికెవరికైనా టికెట్ ఇస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. ఈ విషయాన్ని మధుయాష్కీ గౌడ్ దృష్టికి కూడా తీసుకువచ్చారు.

హామీలు మరిచిన టీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పండి

(మొదటిపేజీ తరువాయి)

పాటు మరెన్నో పథకాలను టీఆర్ఎస్ ప్రభుత్వం తిర స్కరించిద న్నారు. ఆదివారం రాత్రి అంబర్‌పేట్ ఛేనెంబర్‌లోని మహారాణాప్రతాప్ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ అంబర్‌పేట నియోజకవర్గ సద స్సు జరిగింది. నియోజకవర్గ కన్వీనర్ ఎడెల్లి అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కేంద్రమంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు శుష్కవాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల కోసం 2 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లను నిర్మించారో సమాధానం చెప్పాలన్నారు. మతతత్వ ఎంఐఎంతో జతకట్టిన టీఆర్ఎస్ తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిం చలేకపో యిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో ప్రాణాలర్పించిన అమరులను టీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరిం చిందని, అమరుల కుటుంబాలను ఆదుకో లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక టీఆర్ఎస్‌కు ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పాలన్నారు. రాష్ట్ర ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని అధికారంలోకి తీసుకుని రావాలని కోరారు. ప్రజా సేవకుడైన కిషన్‌రెడ్డిని అంబర్‌పేట ఓటర్లు తమ ఆమూల్యమైన ఓటు వేసి నాలుగవసారి ఆశీర్వ దించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం అధి కారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినాన్ని అధికారంగా నిర్వహిస్తుందన్నారు.

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
CIN: L18100TG2007PLC053831
నమోదిత కార్యాలయం: 1వ అంతస్తు, సూర్యా టవర్స్, 105, ఎస్‌పి రోడ్డు, సికింద్రాబాద్, టీజీ-500 003
టెలిఫోన్ నెం. 040 27813360, E-mail: samba.ngp@gmail.com, Website: www.suryaamba.com
ప్రకటన
30 సెప్టెంబర్, 2018తో అంతమైన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరానికి కంపెనీ యొక్క ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు ఇతర విషయాలతో పాటు పరిశీలించి ఆమోదించుటకు కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం **12 నవంబర్, 2018 సోమవారం** నాడు కంపెనీ యొక్క కార్పొరేట్ కార్యాలయం ఎ-101, కన్నా అపార్ట్‌మెంట్, 128, ఢోని, కటోల్ రోడ్డు, నాగ్‌పూర్-440013 (ఎం.హెచ్) వద్ద జరుపుటకు నిర్ణయించబడిందని సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్ 2015లోని రెగ్యులేషన్ 47తో చదువబడే రెగ్యులేషన్ 29కు అనుగుణంగా ఇందుమూలంగా తెలియజేయడమైనది. కంపెనీ యొక్క వాటాలు జాబితాలో చేర్చబడిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్ బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia.com) పై కూడా లభిస్తుంది.
సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ తరఫున
సం/-
వీరేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00013314
తేది: 05/11/2018
ప్రదేశం: సికింద్రాబాద్

ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ - వేలం ప్రకటన
గడువు మీరిన లేదా నిర్ణీత కాలంలోగా చెల్లింపులు జరపని లేదా పరిమితి ఉల్లంఘించిన (margin breach) ఖాతాలకు చెందిన బంగారు ఆభరణాల వేలం నిర్వహించాలని ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ నిర్ణయించిందని ఇందుమూలంగా ప్రజలందరికీ తెలియజేయడమైనది. వేలం 16-11-2018 శుక్రవారం నాడు ఉ. 10.00 గం. మరియు మ. 12.00 గం. మధ్యన దిగువ తెల్పిన సంబంధిత శాఖల వద్ద నిర్వహించబడుతున్నది మరియు ఇది వేలం ప్రక్రియ పూర్తయ్యేంతవరకు కొనసాగుతుంది.
DILSUKHNAGAR:040-40200566 FEDDKNOGL0459363, 453921, 666486, 705977, 708298, 737990, 744366, 750231, 740615, A S RAO NAGAR:040- 40200607 FEDASROGL0454771, 456199, 454204, 452038, 456601, 661611, 703214, 706116, 738035, 739857, S.R.NAGAR: 040-23775319 FEDBLNOGL0458027, 458247 AMBERPET:040-27403021 FEDAMBOGL0453718, 457422, 452371, 701710, ATTAPUR:040-40149600 FEDATPOGL0455183, 457547, 457204, 701744, 739767 NACHARAM: 040-64569645 FEDNACOGL0451912, 667101, 737028, 740716 BOWENPALLY:040-40189610 FEDBWPOGL0661515, 663603, 743901 KUKATPALLY:040 -23157175 FEDKUKOGL0737218, 750116, RAMNAGAR:040-27664498 FEDRNGOGL 0697972, VANASTHALIPURAM:040-49020201 FEDVNSOGL0458135, 699571, 706885
పై శాఖల చిరునామా మరియు ఇతర వివరాలు తెలుసుకొనుటకు మా వెబ్‌సైట్ www.fedfina.com ను దర్శించండి.
ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరఫున
సం/- అధీకృత సిగ్నేటరీ
హైదరాబాద్:05-11-2018

ఉద్యమ ఆకాంక్షలు నేరవేర్చేందుకే మహాకూటమి

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. ఆదివారం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అకారణంగా ప్రభుత్వాన్ని రద్దు చేసి యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి ముందస్తు ఎన్నికల పేరుతో కేసీఆర్ సిద్ధమ య్యారని ప్రజలందరూ ముక్తకంఠంతో నియంత పాలనను అంతం చేసి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని కేసీఆర్ ప్రజలను తీవ్రంగా మోసగించారన్నారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్రబిందువు వరంగల్, ఓరుగల్లు బిడ్డల పోరు మరవలేనిది, మరిచిపోలేనిదని ఆయన కొనియాడారు. వరంగల్ మార్కెట్‌లో దోపిడీలు అన్యాయాలు జరుగుతున్న పట్టించుకోకపోవడం దారుణ మన్నారు. న్యాయం చేస్తాడని టీఆర్ఎస్‌ను ఎన్నుకుంటే ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని తీరని అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. ప్రధానంగా రాష్ట్రానికి రావాల్సిన కొలువుల విషయంలో ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువత, నిరుద్యోగులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న సమయంలో వారి ఆశలు, ఆశయాలపై నీళ్ల చల్లి కొలువులు ఇవ్వకుండా మరోసారి మోసం చేశారన్నారు. అనేక సంవత్సరాలు లైబ్రరీలకే పరిమితమైన యువత కొలువులపై ఆశతో ఎన్నో విధాలుగా సిద్ధపడ్డారన్నారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలే తప్ప, యువతకు చేసిన ప్రయోజనం ఏమిలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రజల పాత్ర జాతీయస్థాయిలో కొనియాడదగినదని ప్రశంసించారు. రాజకీయ నాయకులను, మంత్రులను కూడా కునుకు నిద్రపట్టకుండా వారి గృహాలను ముట్టడించి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఘనత కేయూ విద్యార్థులకు దక్కుతుందని అభినందిం చారు. ప్రధానంగా రైతులు 4500మంది ఆత్మహత్యలు తెలంగాణ రాష్ట్రంలో చేసుకున్నారంటే ఆ పుణ్యం కేసిఆర్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ పథకం ద్వారా ధనికులే తప్ప పేద రైతులకు ఎక్కడ న్యాయం జరిగిందని ప్రశ్నించారు. గోదావరి ద్వారా రావాల్సిన నీళ్లు వరంగల్‌కు నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సకాలంలో నిర్మిస్తే రాష్ట్రానికి 40వేల కోట్ల రూపాయలు ఆదాయం మిగిలేదని అన్నారు. రీడిజైన్ల పేరుతో ప్రాజెక్టులను పునర్నిర్మిస్తున్నా మని,ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపడమే పనిగా పెట్టుకు న్నారని విమర్శించారు. ప్రజలందరూ మరోసారి మోసపోకుండా టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో నెలకొల్పిన ఉద్యమాన్ని మరల అందిపుచ్చుకుని ముందుకు సాగాలని అన్నారు.

నిరసన సెగలు

(మొదటిపేజీ తరువాయి)

టీఆర్ఎస్ శ్రేణులు కూడా ఎదురుదాడికి దిగాయి. దానితో ఘర్షణ చోటు చేసుకుంది. అనునిత్యం ఇట్లాంటి నిలదీతలు అత్యధిక మంది అధికార పార్టీ అభ్యర్థులు ఎదుర్కొంటున్నారు. తమ ఊర్లకు రావొద్దని ప్రజలు అభ్యర్థులను తరిమికొడున్నారు. ఇంటింటి ప్రచారం కోసం వస్తున్న వారిని తీవ్రంగా ప్రశ్నలు సంధిస్తూండడంతో ఏం చెప్పాలో తెలియక బిక్కమొహం వేసుకుని తిరుగబాట పడుతున్నారు. స్పీకర్ మధుసూదనాచారి, ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునిత, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, చందూలాల్, ఈటల రాజేందర్‌కు కూడా జనం తిరుగుబాటు తప్పలేదు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లో కూడా నిరసన సెగలు అంటుకున్నాయి. కొత్తగూడెంలో జలగం వెంకట్రావు, మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మానకొండూరులో రసమయి బాలకిషన్, తుంగతుర్తిలో గాదరి కిశోర్, నకిరేకల్ లో వేముల వీరేశం, వైరాలో మదన్‌లాల్ , మహబూబ్‌నగర్‌లో శ్రీనివాస్‌గౌడ్, స్టేషన్ ఘన్‌పూర్‌లో రాజయ్యపై జనం తిరగబడ్డారు. మంత్రి కేటీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్ల, ఇబ్రహీంపట్టణంలో కిషన్‌రెడ్డి, మహేశ్వరంలో తీగల కృష్ణారెడ్డి, వేములవాడలో చెన్నమనేని రమేష్‌పై కూడా జనం అసంతృప్తి వ్యక్తం చేశారు. అత్యధికులైన సిట్టింగ్‌లు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడింది. ప్రతి రోజు నాలుగైదు నియోజక వర్గాల్లో అభ్యర్థులపై జనం నిరసన గళం వినబడుతుంది. కూటమి అభ్యర్థులను ప్రకటించక ముందే సిట్టింగ్‌లపై జనం నిరసన వ్యక్తం చేయడం, గ్రామాలకు రావొద్దని అడ్డుకోవడంతో ఉధృక్త వాతావరణం నెలకొంటుంది. అత్యధికులైన సిట్టింగ్‌లు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయని కారణంగానే ప్రజా నిరసన వ్యక్తమవుతుందని టీఆర్ఎస్ అధిష్టానం గుర్తించి నష్ట నివారణ చర్యలకు శ్రీకారం చుడుతుంది. జనం నుండి నిరసనలపై నీళ్లు చల్లడానికి వ్యూహాత్మక రాజకీయ కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. అత్యధిక నియోజక వర్గాల్లో ట్రబుల్ షూటర్లను రంగంలోకి దింపుతున్నారు.